**శ్రీ కొండ లక్ష్మణ్ తెలంగాణ ఉద్యాన విశ్వ విద్యాలయం**

**అడ్మిన్  ఆఫీసు , ములుగు (వి &మం.), సిద్దిపేట్ జిల్లా – 502279, తెలంగాణ**

**రాష్ట్ర రైతాంగనికి వాతావరణ ఆధారిత ఉద్యాన సలహాలు**

**29-01-2026 నుండి 04-02-2026**

**ఈ వారం తీసుకోవాల్సిన జాగ్రత్తలు:**

**గత రెండు రోజుల వాతావరణం:**

- గడిచిన రెండు రోజులలో రాష్ట్రంలో వాతావరణం పొడిగా ఉంది. పగటి ఉష్ణోగ్రతలు 28 నుండి 29 డిగ్రీల సెల్సియస్ మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 16 నుండి 18 డిగ్రీల సెల్సియస్ గా నమోదయ్యాయి.

**రాబోవు ఐదు రోజుల వాతావరణ విశ్లేషణ:**

- హైదరాబాద్ వాతావరణ కేంద్రం వారు అందించిన సమాచారం ప్రకారం రాబోవు ఐదురోజులలో రాష్ట్రంలో వాతావరణం పొడిగా ఉండవచ్చు. పగటి ఉష్ణోగ్రతలు 28నుండి 29 డిగ్రీల సెల్సియస్ మధ్య మరియు రాత్రి ఉష్ణోగ్రతలు 16 నుండి 18 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదుకావచ్చు.

**వాతావరణ ఆధారిత కూరగాయల సలహాలు:**

- శీతాకాలంలో మొక్కలకు కనీసం 5 నుండి 6 గంటల ప్రత్యక్ష సూర్యరష్మి అవసరం. చలి ఎక్కువగా ఉండటం వల్ల సూక్ష్మదాతు లోపాలు ఏర్పడే అవకాశం ఉంది కాబట్టి సూక్ష్మధాతువైన ఫార్ములా - 4 (5 గ్రాములు) ఒక లీటర్ నీటిని కలిపి పిచికారి చేయాలి.

- రాబోయే వేసవి కాలంలో చీడపీడలను తట్టుకునే హైబ్రిడ్ విత్తనాలు ఎంచుకోవాలి ఎత్తైన నారుమండ్లు 15 సెంటీ మీటర్ల ఎత్తును మరియు 8 నుంచి 10 సెంటీ మీటర్ల వరుసకు వరుస దూరంలో విత్తుకోవాలి. విత్తిన బెడ్లను ఎండిన వరిగడ్డితో కప్పిపెట్టి ఎడల త్వరగా మొలకెత్తుతాయి.

- టమోటా, మిర్చి, వంకాయలకు నర్సరీలో విత్తనం వేయడానికి ఉత్తమ సమయం, నేరుగా విత్తనం వేయడానికి: బెండకాయ, గుళుగోస, కారల, సొరకాయ మరియు ఆకుకూరలు.

- పేనుబంక (టొమాటో, బీన్స్, క్యాబేజీ, క్యాలీ ఫ్లవర్ మరియు కొలకాసియా): ఫిప్రోనిల్ 5% SC (2 మిలీ/లీ) లేదా ఇమిడాక్లోప్రిడ్ (0.3 మిలీ/లీ) పిచికారీ చేయండి. పండ్లు తొలిచే పురుగు: ఫ్లూబెండియామైడ్ + థియాక్లోప్రిడ్ (0.5 మిలీ/లీ) లేదా ఎమామెక్టిన్బెంజోయేట్ + ఫిప్రోనిల్ (1.2 మిలీ/లీ) పిచికారీ చేయండి.

- **సిర్కోస్పోరా / ఆల్టర్నేరియా ఆకుమచ్చలు**- ప్రస్తుత పరిస్థితి కూరగాయలలో ఆకుమచ్చలకు అనుకూలంగా ఉంటుంది.o కార్బెండోజిమ్+ Mancozeb@2g/లీలేదా హెక్సాకొనాజోల్ @1 ml/l పిచికారీ చేయండి.
- **పొడిబూజు (సొరకాయ)**- ఇది తీగల పై ప్రభావం చూపించే అవకాశం ఉంది (సొరకాయ, కాకరకాయ, సొరకాయ). o నియంత్రణ కొరకు అజోక్సీస్ట్రోబిన్ (1.5g/L) పిచికారీ చేయండి.

ప్రస్తుత పరిస్థితుల్లో మిర్చిపంటలో బ్లాక్థ్రిప్స్ (థ్రిప్స్పార్విస్పినస్) అనుకూలంగా ఉంటాయి.

ప్రతి ఎకరానికి 20 బ్లూస్టిక్కీట్రాప్లను ఇన్స్టాల్చేయండి.

బ్యూవేరియాబాసియానా (5g/L) లేదాస్పినెటోరమ్ (1.0 ml/L) పిచికారీచేయండి.

**తెల్ల ఈగ:**

❖ప్రతిఎకరానికి 20 పసుపు జిగటగా ఉండే ట్రాప్లను ఇన్స్టాల్చేయండి.

❖ఇమిడాక్లోప్రిడ్ (0.3 మిలీ/లీ) పిచికారీ చేయండి.

**మిరప**

- ప్రస్తుతం వాతావరణ పరిస్థితులు మిరపలో నల్ల తామర పురుగులు (*థ్రిప్స్పార్విస్పినస్*) పూతకు ఆశించుటకు అనుకూలం. నివారణకు, నీలం రంగు జిగురు అట్టలు ఎకరానికి 20 చొప్పున అమర్చుకోవాలి. 5 గ్రా. బవేరియాబస్సియానా లేదా 1.0 మి.లీ. స్పైనటోరియం మందును లీటరు నీటికి కలిపి పిచికారీచేయాలి.
- పంటలో పూత రాలిపోకుండా నిలుపుకోవడంతో పాటు త్రిప్స్ నియంత్రణకు, పుష్పారంభ దశ నుంచి 50% పుష్ప దశలో 13:0:45 ($KNO_3$) లీటరు నీటికి 5 గ్రా, బోరిక్ యాసిడ్ లీటరు నీటికి 1 గ్రా, స్పైనెటోరామ్11.7% SC లీటరు నీటికి 0.5 మి.లీ కలిపి పిచికారీ చేయాలి. ఈ పిచికారీని సాయంత్రం వేళల్లో సరిపడా నీటితో సమానంగా పడేలా చేయాలి. త్రిప్స్ తీవ్రత కొనసాగితే 10 రోజుల తర్వాత మళ్లీ ఒకసారి పిచికారీ చేయవచ్చు.

మిరపలో తెల్లదోమ

❖ ప్రతి ఎకరానికి 20 పసుపు స్టిక్కీట్రాప్లు ఏర్పాటుచేయండి

❖ ఇమిడాక్లోప్రిడ్ (0.3 మి.లీ/లీ) రాయండి.

పండ్లు

- **మామిడి** - పూత పూర్తిగా విచ్చుకొని, నల్లపూత దశ లేదా గుండు సూది పరిమాణం వచ్చిన తరువాత నీరు అందించడం ప్రారంభించాలి, 4 లేదా 6 డ్రిప్పర్లను కాండానికి 1.5 మీ. దూరంలో ఉంచి రోజుకు 2 గంటల పాటు నీరు అందించాలి. రసం పీల్చే పురుగులను నియంత్రించడానికి ఇమిడాక్లోప్రిడ్ @0.3మి.లీ/లీ. లేదా థయామిథాక్సామ్ @ 0.5 గ్రా/లీ. నీటికి కలిపి పిచికారీ చేయాలి. బూడిద తెగులు నియంత్రణకు నీటిలో కరిగే గంధకం @ 3 గ్రా/లీ. లేదా హెక్సకొనజోల్ @ 1 మి.లీ/లీ. పిచికారీ చేయాలి. తోటలో సమర్థవంతమైన పరాగ సంపర్కం మరియు పిందెలు కట్టడం కోసం ఎకరాకు 2 తేనెటీగల పెట్టెలను ఏర్పాటు చేయాలి.

- **జామ** - టీ దోమ మరియు కాంకర్యాక్క సంక్లిష్ట లక్షణాలు గమనించినట్లయితే, దెబ్బతిన్న పండ్లను సేకరించి నాశనం చేయాలి మరియు తరువాత ల్యామ్డాసైహలోథ్రిన్ @ 0.5-1.0 మి.లీ/లీటరు + కార్బెండజిమ్ + మాంకోజెబ్ @ 2 గ్రా/లీచొప్పున పిచికారీ చేయాలి.

- **నిమ్మ మరియు బత్తాయి**- పూత మరియు పిందె రాలడాన్ని నివారించడానికి ప్లానోఫిక్స్ @ 1.0 మి.లీ/ 4.5 లీటర్ల నీటిలో కలిపి పిచికారీ చేయాలి.

  * బత్తాయిలో మంగు ముందుస్తు నివారణకు, పిందెకట్టే దశలో సల్ఫర్ (3 g/l) లేదాఓమైట్ (2 ml/l) లేదా డైకోఫాల్ (5 ml/l) లేదా ఫాసలోన్ (3 ml/l) పిచికారీ చేయాలి.

- **ద్రాక్ష** - తోటల్లో మీలీబగ్దాడి మోస్తరుగా ఉండవచ్చు. అవసరమైతే మొక్కల పై స్పాట్అప్లికేషన్గాబుప్రోఫెజిన్ 25 SC @ 1.25 మి.లీ + *మెటార్హి జియం అనిసోప్లియే* 3 మి.లీ/లీనీరుతోప్లాంట్స్ప్రేయాలి.

ఔషధ మరియు సుగంధమొక్కల

పసుపు

- పసుపు ఆకులు పసుపు రంగుకు మారడం ఒకవైపుకు వాలిపోవడం, రోజు లక్షణాలను గమనించి కోత మొదలు పెట్టాలి.నేల పై భాగాలను పొలానికి దగ్గరగా కత్తిరించాలి. కోతకు 1 లేదా 2 రోజుల ముందు తేలిక పాటి నీటి పారుదల ఇవ్వాలి.
- పసుపును కోసిన తర్వాత పసుపు దుంపలకు అంటి ఉన్నమట్టిని తొలగించి శుభ్రపరచాలి. పంటకోత సమయంలో కొమ్ములకు ఏవిధమైన దెబ్బ తగలకుండా జాగ్రత్తపడాలి. శుభ్రపరచిన తల్లి, పిల్ల దుంపలను వేరు చేయాలి. వీటితో పాటు దుంప పుచ్చు/కుళ్ళుఆశించిన దుంపలు, కొమ్ములు కూడా వేరు చేయాలి.
- తవ్విన 2-3 రోజుల్లోపల ఉడికించాలి. దీని వల్ల మంచి నాణ్యతతో పాటు రికవరీ అధికంగా ఉంటుంది. ఆలస్యంగా ఉడక బెట్టడం వల్ల రికవరీతో పాటు నాణ్యత తగ్గుతుంది. ఉడక బెట్టేటప్పుడు దుంపలను, కొమ్ములను వేరుగా ఉడకబెట్టాలి.
- ఉడకబెట్టిన పసుపును చదునైన, శుభ్రమైన నేలలే దాటార్పాలిన్నీట్లేదాసిమెంట్ప్లాట్ఫారం పైకుప్పగా పోయాలి. 24 గంటల తర్వాత 2, 3 అంగుళాల మందం ఉండేలా పరచాలి.
- ఎండిన పసుపు కొమ్ములు పైనున్న ముడుతలు, పొలుసులు, చిన్నవేర్లు వంటివి తొలగించి ఆకర్షణీయంగా మెరుగు పరిస్తే మార్కెట్లో మంచి ధర లభిస్తుంది.
- అలోవెరా - అవసరమైతే తేలిక పాటి నీటి పారుదల; కలుపు మొక్కలు మరియు ఎండిపోయిన ఆకుల తొలగింపు; చీడపీడలగమనిక.
- అశ్వగంధ- ఎండిన వేర్లను సరిగా పొడి, గాలి వచ్చేచోట నిల్వ చేయడం; గ్రేడింగ్ మరియు  ప్యాకింగ్.
- కల్మేఘ్ (నేలవేము) -  తేలిక పాటి కలుపు నివారణ వంటి అంతర సాగుపనులు చేయాలి. అవసరాన్ని బట్టి నీటి పారుదల.
- లెమన్‌గ్రాస్ – నీటి పారుదల కొనసాగింపు; ఎండిన ఆకులు తొలగింపు; కోతకు సిద్ధం చేయడం.
- జెరానియం – అర్ధఛాయా పరిస్థితులు నిర్వహణ; తేలిక పాటి నీటి పారుదల; చీడపీడల గమనిక.

- మింట్- క్రమమైన నీటి పారుదల; కలుపు తొలగింపు; శాకీయవృద్ధికి అనుకూల చర్యలు.
- తులసి (బేసిల్)- తేలిక పాటి నీటి పారుదల; అవసరమైతే మొక్కలను మొక్కల మధ్య అంతరం పెంచడం/ మొక్కలను తొలగించడం (థిన్నింగ్) సందర్భాన్నిబట్టి.
- ఆయిల్ పామ్- ఎదిగిన ఆయిల్ పామ్ తోటల్లో తగిన మట్టితేమను కాపాడేందుకు ప్రతిరోజూ ఒక్కోమొక్కకు సుమారు 160–200 లీటర్ల నీరు అందిస్తూ క్రమబద్ధమైన సేద్యం నిర్వహించాలి. లేత ఆయిల్‌పామ్తోటల్లో వేసవికాలంలో వేడి మరియు గాలుల ప్రభావాన్ని తగ్గించేందుకు మొక్కచుట్టూ రెండు నుంచి నాలుగు వరుసలలో జనుమును (*Crotalaria juncea*) నాటుకోవాలి. ఎదిగిన తోటల్లో ప్రతినెలా ఒక ఎకరాకు 5 కేజీల యూరియా, 3 కేజీలడి.ఏ.పి., 5 కేజీల మ్యూరేట్ ఆఫ్పొటాష్‌ను బిందు/తుంపర సేద్యం ద్వారా అందిస్తూ ఫర్టిగేషన్ కొనసాగించాలి. తేమ నిలుపుదల కోసం అందుబాటులో ఉన్న సేంద్రియ అవశేషాలతో మొక్కపాదుల్లో మల్చింగ్‌ను బలోపేతం చేయాలి. తెగుళ్లు మరియు పోషక లోపాల కోసం మొక్కలను క్రమం తప్పకుండా పరిశీలించి ముందస్తు నివారణ చర్యలు చేపట్టాలి. పండిన గెలలను నిర్ణీత వ్యవధుల్లో కోయడం కొనసాగిస్తూ మొత్తం తోటలో శుభ్రత మరియు పరిశుభ్రతను పాటించాలి

పూలు

- చందిని/Annual Chrysanthemum - పూల కోతకు ఒక రోజు ముందు పలుచటి నీటితడులు ఇవ్వడం వలన పూల నిల్వకాలం పెరగడంతో పాటు పూలు ఎక్కువ బరువు తూగుతాయి. పూతదశలో సూక్ష్మధాతువుల పిచ్చికారి @4 ml/l చేయాలి.
- గ్లాడియోలస్- గ్లాడియోలస్ పూల బరువుకి మొక్క ఒరిగి పోకుండా మొక్క మొదళ్లలో మట్టిని ఎగదోసి మరియు కర్రతో ఊత మందించాలి. పూతదశలో సూక్ష్మధాతువుల పిచ్చికారి @4 ml/l చేయాలి.
- మల్లె:- జాస్మినం ఆర్కులేటర్ అంటే సన్నజాజులు వీటిలో జనవరి ఆఖరివారంలో కత్తిరింపులు చేయాలి. కొమ్మలను దగ్గరికి చేసి తాడుతో కట్టి 45 సెంటీ మీటర్ల నుండి 50 సెంటీ మీటర్లు ఎత్తులో కత్తిరించాలి. కొమ్మ కత్తిరింపులను మొక్కలు నాటిన రెండో సంవత్సరం నుండి చేపట్టాలి కొమ్మ కత్తిరింపుల తర్వాత కాపర్ఆక్సీక్లోరైడ్ 3 గ్రాములు పర్లీటర్నీటిలో కలిపి పిచికారి చేయాలి.